మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :275 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 06-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## బడ్జెట్ సమావేశాలకు గులాబీ బాస్ రెడీ ?

### కేసీఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి



బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చాలా కాలం తర్వాత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరవుతున్నారు. ఈనెల 9 నుంచి జరిగే తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటారు బీఆర్ఎస్ అధినేత. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తర్వాత కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఏడాదిన్నర కాలంగా మూడుసార్లు మాత్రమే తెలంగాణ భవన్‌లో సమావేశాలు నిర్వహించారు. రెండు వారాల క్రితం జరిగిన సమావేశంలోప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రకటించారు కేసీఆర్. పార్టీ ఆవిర్భావించి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు బీఆర్ఎస్ అధినేత. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చిన కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఇదే సమయంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతుండటంతో సభకు హాజరుకావాలని డిసైడ్ అయినట్టు తెలుస్తుంది. %బూదీజ%, కాళేశ్వరం, అప్పుల విషయంలో ప్రభుత్వ తీరును సభ సాక్షిగా కేసీఆర్ ఎండగడతారంటున్నారు బీఆర్ఎస్ నేతలు. గత బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు మాత్రమే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ తర్వాత మీడియా పాయింట్ వద్ద మాట్లాడి వెళ్లిపోయారు. ఒకరోజు అసెంబ్లీకి వచ్చి మొహం చాటేసారని అధికార పార్టీ ఆరోపించింది. ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ నేతలు నోరు తెరిస్తే .. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి కేసీఆర్ అంటూ సవాల్ చేయడం.. మరోవైపు బీఆర్ఎస్ అధినేత సభకు రావడం లేదని హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడం.. అనర్హత హెచ్చరికలు కూడా కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లేందుకు కారణాలుగా చెబుతున్నారు బీఆర్ఎస్ నేతలు. కేసీఆర్

## కేసీఆర్‌పై కోపంతో రైతులకు అన్యాయం చేయొద్దు..: హరీష్‌రావు



సిద్దిపేట జిల్లా: బీఆర్ఎస్ నేత , మాజీ మంత్రి హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రంగనాయక సాగర్‌లోకి నీటిని విడుదల చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. చిన్న కోడూరు మండలం, చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్ట్‌ను హరీష్ రావు బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజక వర్గంలో 50 వేల ఎకరాల్లో పంట సాగు అవుతుందని, తన కోరిక మేరకు ఒక్క టీఎంసీ నీటిని ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారన్నారు. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచి పెట్టాలని చూస్తోందని, ఎస్ఆర్ఎస్పీ నీరు తగ్గినా కూడా కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశామని హరీష్ రావు చెప్పారు. మేడిగడ్డలోని ఒక్క బ్లాక్‌లోని ఒక పిల్లర్ మాత్రమే కుంగితే బీఆర్ఎస్ పై బురద జల్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ రైతులకు అన్యాయం చేయవద్దని కోరారు. కల్లులేని కబోదుల్లగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని అని.. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరవాలని హరీష్ రావు సూచించారు. కాగా ప్రభుత్వ భూముల అమ్మకానికి కాంగ్రెస్ సర్కార్ పన్నాగం వేసిందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. భూములు అమ్మే ప్రసక్తే లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంచు భూమిని కూడా అమ్మబోమని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి.. ఇప్పుడు రూ. వేల కోట్ల విలువైన భూములను వేలం వేసేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియామకానికి గత నెల 28న టెండర్లు పిలవడం సర్కారు దిగజారుడు తనానికి పరాకాష్ఠ అన్నారు. తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ అయిందని టెండర్ నోట్‌లో ప్రస్తావించారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించిన తెలంగాణను కాంగ్రెస్ 14 నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శించారు.

## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 ఫైన్..

### ఇంతకీ కేసు ఏంటో తెలుసా?

లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీకి మళ్లీ కోర్టు చిక్కులు ఎదురయ్యాయి. స్వాంతంత్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యల కేసులో రాహుల్ హాజరుకాకపోవడంపై లక్నో కోర్టు సీరియస్ అయ్యింది. ఆయనకు రూ. 200 జరిమానా విధించారు న్యాయమూర్తి. ఏప్రిల్ 14వ తేదీన రాహుల్‌గాంధీ కచ్చితంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. వీరసావర్కర్ పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారన్న కేసులో రాహుల్ గాంధీకి ఇప్పటికే పలు మార్లు లక్నో కోర్టు సమన్లు పంపింది. కోర్టు ముందు హాజరు కావాలని ఆదేశించింది. 2002 మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సావర్కార్‌పై రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేసు నమోదయ్యింది. బ్రిటీష్ వాళ్లకు సావర్కర్ పనిమనిషి అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు రాహుల్‌గాంధీ. ఆయన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగింది. చరిత్రను రాహుల్ గాంధీ వక్రీకరించారని, సావర్కర్ వంటి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుని అగౌరవపరిచారని విమర్శలు వెల్లువెత్తాయి. రాహుల్ వ్యాఖ్యలు కాంగ్రెస్, బీజేపీ మద్దతుదారుల మధ్య తీవ్ర చర్చకు దారితీసింది. నృపేంద్ర పాండే అనే లాయర్ ఇచ్చిన ఫిర్యాదుపై లక్నోలో కేసు

2లో



### కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా

## అంజిరెడ్డి విజయం



కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో అంజిరెడ్డి గెలుపొందారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో %దీజీ% అభ్యర్థి విజయం సాధించారు. చివరి వరకు హోరాహోరీగా కౌంటింగ్ కొనసాగింది. కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి రెండో స్థానంలో ఉండగా.. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మూడో స్థానానికి పరిమితం అయ్యారు. ఒక వైపు కౌంటింగ్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుండగానే కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కేంద్రం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఇప్పటికే కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీని కైవసం చేసుకున్న బీజేపీ ఇప్పుడు గ్యాడ్యుయేట్ స్థానాన్ని కూడా తన ఖాతాలో వేసుకుంది. సగం తెలంగాణలో బీజేపీ పట్టు సాధించినట్లయింది. 6 లోక్‌సభ స్థానాలు, 42 అసెంబ్లీ స్థానాలలో బీజేపీ ప్రభావం స్పష్టంగా కనిపించింది. 13 జిల్లాలు, 217 మండలాల్లో బీజేపీ హవా కొనసాగింది. కరీంనగర్ ఎమ్మెల్సీ విజయంలో కిషన్‌రెడ్డి కీలకపాత్ర పోషించారు. రెండు ఎమ్మెల్సీలు గెలుచుకోవడంతో తెలంగాణ బీజేపీలో విజయోత్సాహం కనిపిస్తోంది.

### సీఎం రేవంత్‌తో చర్చకు సై..

## మల్లన్న ఛాలెంజ్

హైదరాబాద్, మార్చి 5: పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై మల్లన్న ఈరోజు (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. “నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్

2లో



## ప్రజలు మావైపే ఉన్నారనేందుకు ఇదే నిదర్శనం



కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ రాజకీయ పరిణామాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయిన సీఎం.. అనంతరం మీడియాతో మాట్లాడారు. అవి ఆయన మాటల్లోనే.. “రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్నాం. ప్రజలు మావైపే ఉన్నారనేందుకు ఈ ఫలితాలే నిదర్శనం. అభివృద్ధి సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం. ఇవాళ ఢిల్లీ రెండు కీలక సమావేశాలు జరిగాయి. ఏపీ రాజకీయ పరిణామాలపై అమిత్ షాతో చర్చించాం. ఎన్డీఏ ఎలా ముందుకెళ్లాలనే అంశంపై

2లో

## కాంగ్రెస్ పార్టీలో 3 కేటగిరీలు..

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆమె సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆమె రాక తర్వాతే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ నుంచి బహిష్కరించినట్లు హస్తం పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతుండగా.. తాజాగా ఆమె పార్టీని బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే నామినేటెడ్ పదవుల భర్తీపై మీనాక్షి నటరాజన్

## బడ్జెట్ సమావేశాలకు గులాబీ బాస్ రెడీ? కేసీఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి

అసెంబ్లీకి హాజరుకావడంపై బీఆర్ఎస్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేసీఆర్ అసెంబ్లీకి హాజరైతే ఆయన స్థాయిని కూడా పట్టించుకోకుండా అధికారపార్టీ అవహేళన చేస్తుందని బీఆర్ఎస్‌లోని ఓవర్గం అనుమానిస్తుంది అందుకే అసెంబ్లీకి దూరంగా ఉంటే మంచిదని చెబుతుంది. మరోవర్గం మాత్రం కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లి అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాల్సిందేనంటున్నారు. ఒకవేళ అధికార పార్టీ మైక్ కట్ చేసినా.. అవమానించినా ప్రజల్లో ఆ పార్టే పలచనైపోతుందని చెబుతున్నారు. %ఎశీఱఎవ%.. బీఆర్ఎస్ నేతల వాదనలు ఎలా ఉన్నా ఈ బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవడం పక్కా.. అధికార పార్టీ తప్పులను తూర్పార పట్టడం డబుల్ పక్కా అంటున్నారు ఆయన సన్నిహితులు. అయితే చాలా రోజుల తర్వాత అసెంబ్లీకి వెళ్తున్న కేసీఆర్ ఏం మాట్లాడుతారన్నది ఆసక్తికరంగా మారింది

## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 ఫైన్.. ఇంతకీ కేసు ఏంటో తెలుసా?

నమోదయ్యింది. సీఆర్‌పీసీ సెక్షన్ 156(3) కింద పాండే దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరపాలని కోర్టు ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో తాజాగా కేసును విచారించిన కోర్టు రాహుల్ గాంధీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏప్రిల్ 14వ తేదీన రాహుల్ కోర్టుకు హాజరుకాకపోతే తీవ్ర చర్యలు తప్పవని న్యాయస్థానం హెచ్చరించింది.

## కాంగ్రెస్ పార్టీలో 3 కేటగిరీలు..

దృష్టిసారించారు. ఈ నేపథ్యంలోనే పార్టీలోని నేతలను మూడు కేటగిరీలుగా విభజించారు. కాంగ్రెస్ పార్టీలో ముందు నుంచి ఉన్నవారితో ఒక కేటగిరీ.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు హస్తం పార్టీలో చేరినవారితో మరో కేటగిరీ.. ఇక ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ జెండా కప్పుకున్నవారితో ఇంకో కేటగిరీని ఏర్పాటు చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీసో పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీలో ఈ 3 గ్రూపుల్లో ఉన్న నేతలకు కేటగిరీల వారీగా ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు సమాచారం. ఇందుకోసం 10 ఏళ్లు పార్టీలో ఉన్నవారి జాబితా ఇవ్వాలని పీసీసీ వర్గాలను మీనాక్షి నటరాజన్ కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే మొదటి నుంచి పార్టీలో ఉన్నవారికే పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిసింది. దీంతో కొత్తగా పార్టీలో చేరిన నేతల్లో కొంత ఆందోళన నెలకొన్నట్లు తెలుస్తోంది.మరోవైపు.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పనితీరుపై మీనాక్షి నటరాజన్ వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. మంగళవారం మెదక్, మల్కాజ్‌గిరి స్థానాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నేతలతో మీనాక్షి నటరాజన్ వేర్వేరుగా సమావేశం అయ్యారు.

## నాలా విస్తరణ పనులను వేగవంతం చేయండి : ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నాలాల విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిహెచ్ఎంసీ సీఈని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ కోరారు.బుధవారం జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రాజెక్టు సీఈ భాస్కర్ రెడ్డి భాస్కర్ రెడ్డిని ఎమ్మెల్యే గాంధీ కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు, లింక్ రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయాలని,నాలల విస్తరణ పనులకు నిధులు మంజూరు అయ్యేలా చూడలని, గంగారాం చెరువు అలుగు నుండి శంకర్ నగర్ వరకు నాల విస్తరణ పనులు చేపట్టాలని, బక్షి కుంట చెరువు అలుగు నుండి భవాని పురం వరకు నాల పనులు చేపట్టాలని, కాజా గూడ పెద్ద చెరువు నుండి ఎల్లమ్మ చెరువు వరకు వయా సాయి వైభవ్ కాలనీ నాల విస్తరణ పనులు త్వరితగతిన పూర్తయేలా చర్యలు తీసుకోవాలని, ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రధాన్యతగా తీసుకొని నాల విస్తరణ పనులు చేపట్టాలని కోరారు. రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ విజ్ఞప్తి చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన సీఈ భాస్కర్ రెడ్డి వెంటనే నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఘట్కేసర్ మార్చ్ 5(నమస్తే హైదరాబాద్)

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలో గురువారం (06.03.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం మధ్యాహ్నం14:00 నుండి 15:00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, దివ్య నగర్ ఫేస్ వన్ అండ్ సిక్స్, సుప్రభాత టౌన్షిప్, ఎంబీఆర్ నగర్, సాయి ప్రియ కాలనీ, మహాలక్ష్మి పురం, సప్తగిరి కాలనీ, సురేందర్ రెడ్డి కాలనీ, బాబా నగర్, గణేష్ నగర్, నారాపల్లి, మధ్యాహ్నం15:30 నుండి 16:30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు వెంకటాద్రి టౌన్షిప్, చౌదరిగుడ విజయపురి కాలనీ, శివాజీ నగర్ కాలనీ, ఓయూ కాలనీ, మధ్యాహ్నం15:00 నుండి 15:30. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## సీఎం రేవంత్‌తో చర్చకు సై..మల్లన్న ఛాలెంజ్

గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చింపలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు.

## ప్రజలు మావైపే ఉన్నారనేందుకు ఇదే నిదర్శనం

చర్చించాం. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అంశంపై చర్చ జరిగింది. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు.. గతంలో ప్రైవేట్ భూములను 22%జు%లో చేర్చారు. గతంలో అటవీ భూములు కూడా ఆక్రమించారు".. "గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు విజయవంతంగా అమలైంది. ఏపీలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం. ఏపీలో గంజాయి అనే మాట వినిపించకుండా చేసి, యువతను సన్మార్గంలో నడిపించేలా చర్యలు తీసుకుంటాం. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పీడీ కేసులు పెట్టనున్నాం. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకొస్తాం. గత వైసీపీ హయాంలో పెద్దఎత్తున అధికార దుర్వినియోగం జరిగింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక నేరాలు జరిగాయి. రూ.10 లక్షల కోట్ల అప్పులు సహా బకాయిలు మిగిల్చారు. గతంలో పరిమితులు కూడా దాటిపోయారు. ఏపీలో 12.94 శాతం వృద్ధి రేటు సామర్థ్యం కాగా.. ఈ ఏడాది 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా పెట్టుకున్నాం. సంపద సృష్టించలేని వారికి పంపిణీ చేసే హక్కు లేదు. 57 శాతం ఓటుబ్యాంకు, 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఎన్డీఏ కూటమికి ప్రజలు పట్టం కట్టారు".. అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన ముదిరాజ్ సంఘం

ఘట్కేసర్ మార్చ్ 5 (నమస్తే హైదరాబాద్)

మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్, ఆల్ ఇండియా కూలి సమాజ్ ముదిరాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రొట్టం భూపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని తన నివాసంలో కలిసి పలు ముదిరాజ్ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. భూపతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్న ప్రకారం ముదిరాజులను బిసిడి నుంచి బీసీఏకు మార్చాలని, ముదిరాజులను మంత్రివర్గంలోకి తీసుకోవాలని, ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయిన నేపథ్యంలో ముదిరాజులకు కూడా చోటు కల్పించాలని, నామినేటెడ్ పదవులకు కూడా ముదిరాజులకు కేటాయించాలని, ముదిరాజ్ కార్పొరేషన్ కి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో ఈ సమస్యలు సత్వర నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అఖిలభారత కూలి ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు కోడిమల హనుమంతరావు, రాష్ట్ర కార్యదర్శి వెంకట నారాయణ, రాష్ట్ర కోశాధికారి రాందాస్ అశోక్, మాజీ గ్రేటర్ హైదరాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోత రోహిత్ ముదిరాజ్, సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## మక్త అనంతరం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక




బీబీనగర్ మార్చి 5 (నమస్తే హైదరాబాద్)

యాదాద్రి జిల్లా, బీబీనగర్ మండల్, మక్త అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఏర్పడడం జరిగింది. నూతన కమిటీని నియమించుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి చెప్పడం జరిగింది. మక్త అనంతరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ధర్నా బోయిన మహిపాల్, ఉపాధ్యక్షులుగా గ్యార వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీరామ్ జంగయ్య, కోశాధికారిగా బండమీది వెంకటేష్, ఆర్గనైజర్ గా ఎలిమినేటి బసవరెడ్డి, కార్యవర్గ సభ్యులు పోలు మహేష్, మరగొని రాజు, దశరథ గౌడ్, జీలిక రాములు, భీమనపల్లి రాములు, నాశబోయిన యాదగిరి నీ నియమించడం జరిగింది. మహిపాల్ మాట్లాడుతూ నన్ను గ్రామ శాఖ అధ్యక్షుడిగా బలపరిచిన కాంగ్రెస్ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధర్నాబోయిన శంకరయ్య మాజీ సర్పంచ్, ధర్నా బోయిన కేలంధర్, బింగి ఐలయ్య మాజీ వార్డ్ మెంబర్, ధర్న బోయిన కిరణ్, బతుక రవి, వర్మ, బాల బోయిన మహేష్, చింతకాయల బాలకృష్ణ, కనకపోయిన వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నీరా కేఫ్ ను గీత కార్పొరేషన్ కు అప్పగించాలి - మొల్కపురి శ్రీకాంత్ గౌడ్

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 05)

నీరా కేఫ్ ను ప్రభుత్వం గీత కార్పోరేషన్ కు అప్పగించాలని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో గీతకార్మికుల సమస్యలపై ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ తాటి చెట్లపై నుండి కింద పడి చనిపోయిన గీత కార్మికులకు పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు.జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని అన్నారు. అలాగే గీత కార్మికులకు రాష్ట్రమంతటా సేఫ్టీ మోకులను అందజేయాలని అన్నారు.వైన్స్ షాపు టెండర్లలో 25 శాతం రిజర్వేషన్లు గౌడ కులస్తులకు కేటాయించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. లేనిపక్షంలో మార్చి 17వ తారీఖున పెద్ద ఎత్తున తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మొగలగాని అనిల్ గౌడ్, మండల అధ్యక్షులు అనంతుల సత్తయ్య గౌడ్,గొడిశాల యాదగిరి గౌడ్,నర్సింగ్,లింగయ్య గౌడ్ పొదిలశ్రీను గౌడ్,మాద అశోక్, లింగన్న,యాదగిరి,మల్లయ్య, సురేష్,నర్సయ్య,శేఖర్, నాగరాజు హుస్సేన్,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లిలో మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలి : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : జీహెచ్ఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న హౌఅభివృద్ధి పనులపై చర్చించారు. 'ప్రజాహితం, ట్రాఫిక్ రహిత సమాజం'కోసం మరిన్ని లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలనీ కోరారు.
స్థల సేకరణ జరిగి పెండింగ్ లో ఉన్న లింకు రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీసీపీ శ్రీనివాస్ హౌదృష్టికి ఎమ్మెల్యే గాంధీ తెచ్చారు.

1. జె ఎన్ టి యు హౌనుండి ప్రగతి నగర్ హౌవరకు రోడ్డు విస్తరణ ,ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు
2. శ్రీదేవి థియేటర్ నుంచి అమీన్‌పూర్ వరకు రోడ్డు నిర్మాణం పనుల ఆలస్యంపై, మురళీధర్ సొసైటీ రోడ్డు, కొత్త రోడ్ల ప్రతిపాదనలు,అపర్ణ నుంచి గంగారాం వరకు రోడ్డు ఏర్పాటు
3. హెచ్ఎం టి హౌస్వర్ణపురి నుండి పీజేఆర్ ఎన్క్లేవ్ హౌవరకు లింక్ రోడ్డు
4. నల్లగండ్ల నుండి శేరిలింగంపల్లి జోనల్ ఆఫీస్ వరకు కలిపే లింక్ రోడ్డు
5. మియాపూర్ ప్రధాన రహదారి నుండి కల్వరి టెంపుల్ మీదుగా విజ్ఞాన్ స్కూల్ వరకు కలిపే ఫ్లై ఓవర్ లింక్ రోడ్డు పనులు.
6. ముంబాయి జాతీయ రహదారి పై హెూమ్ జ్యూవెల్ నుండి వయా రైల్వే ట్రాక్ మీదుగా జోనల్ కార్యాలయం కు కలిపే ఫ్లై ఓవర్, లింక్ రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.
7. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హెూమ్స్ లింక్ రోడ్డును ఏర్పాటు చేయాలనీ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ను ఎమ్మెల్యే గాంధీ కోరారు. దీంతో హౌసానుకూలంగా స్పందించిన సీసీపీ శ్రీనివాస్ వెంటనే పనులు ప్రారంభం హౌఅయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హౌఉన్నారు.

# ఎమ్మెల్యే తనిఖీతో... ప్రిన్సిపాల్ డిప్యూటేషన్ రద్దు

## గిరిజన గురుకులంలో 15 మంది సిబ్బందికి నోటీసులు

## ఆసిఫాబాద్ కు ప్రిన్సిపాల్ పయనం.. వద్దన్న విద్యార్థులు




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 5:
తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల బాలికల పాఠశాల కళాశాల సోమవారం ఉదయం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆకస్మికంగా తనిఖీ చేసి సమయపాలన పాటించని సిబ్బంది ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సొసైటీ అధికారులు ,జిల్లా కలెక్టర్ ను ఫోన్ ద్వారా పాఠశాల పరిస్థితిని తెలియజేస్తూ, కోరగా తక్షణమే స్పందించిన రాష్ట్ర అధికారులు గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ అరుణశ్రీని ఆసిఫాబాద్ నుండి డిప్యూటేషన్ పై తుంగతుర్తి గురుకులంలో విధులు నిర్వర్తిస్తుంది దీనితో డిప్యూటేషన్ రద్దు కావడంతో తిరిగి ఆసిఫాబాద్ వెళుతుండగా ఒకసారిగా గిరిజన విద్యార్థులు ఆవేదనకు గురై వెళ్లొద్దు మేడం అని వేడుకొన్నారు. ప్రిన్సిపాల్ కు అన్యాయం జరిగిందని, న్యాయం చేయాలని వారు కోరగా, విద్యార్థులకు నచ్చజెప్పి మంచి మార్కులు సాధించి గురుకులానికి గుర్తింపు తేవాలని ఆమె విద్యార్థులను కోరడం గమనార్హం. ప్రస్తుతం గురుకులంలో పరీక్ష ఇంచార్జిగా అరుణను నియమించినట్లు సమాచారం.

# మల్లికార్జున నగర్ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు చింతల యాదయ్య, ఎన్ సబిత

పోచారం మార్చ్ 5 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని కార్చ్వాన్ సింగారం లోని మల్లికార్జున నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వివరాల్లోకెళ్తే మల్లికార్జున నగర్ను అప్పుడు ఉన్న గ్రామపంచాయతీ కానీ, ఇప్పుడు మున్సిపల్ అధికారులు గానీ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది, నీటి సమస్య, డ్రైనేజీ, వీధిలైట్లు, దోమలు, సెక్యూరిటీ, వారు ఏదురుకుంటున సమస్యలు అని అన్నారు. పోచారం మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడగా హెచ్ఎండిఏ అధికారులు మా మున్సిపాలిటీకి మీ కాలనీ నీ అప్పజెప్పగానే ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాత్కాలికంగా శానిటైజర్, డ్రైనేజీ సమస్య ఏమన్నా ఉంటే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్ సబిత, కాలనీ ప్రెసిడెంట్ ఆనంద్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్



సూరజ్, జనరల్ సెక్రెటరీ కె రవీందర్, జాయింట్ సెక్రెటరీ ఫణీంద్ర, ట్రెజరర్ చందు గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్యాంసుందర్, బాలరాజ్, నాగేంద్ర,హరిప్రసాద్, కేశవ్, రాకేష్, జావేద్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పసునూరు ఆదర్శ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 05)
నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలని ఎంపిక చేసుకుని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే చదివిన చదువుకు సార్ధకత ఉంటుందన్నారు. అలాగే సమాజంలో మంచి హెూదా గుర్తింపు రావాలంటే చదువే శరణ్యమని, చదువే జీవితానికి మంచి విలువను తీసుకొస్తుందని అన్నారు. పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బాలరాజు సోమసుందర్ రవి లింగరాజు కృష్ణ నాగరాజు వీరన్న అశోక్ సాధన రాధా హసీనా సుమలత తిరుమల తదితరులు పాల్గొన్నారు.







# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా అద్దంకి దయాకర్ అవకాశం ఇవ్వాలి

## చింతకుంట్ల రంజిత్ తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 5:
తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి స్పోక్స్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రంజిత్ కోరారు .రెండు పర్యాయాలు తుంగతుర్తి నియోజకవర్గం నుండి అసెంబ్లీ అభ్యర్థిగా బి ఫారం పొంది కొద్దిపాటి ఓట్ల తేడాతో ఓటమికి గురయ్యారు. ఆ తర్వాత మూడోసారి అవకాశం వచ్చినట్టు వచ్చి చేజారి నూతనంగా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలకి వచ్చిన మందుల సామేలుకు అధిష్టానం టికెట్ ఖరారు చేసారు. దీనితో భంగపడ్డ అద్దంకి దయాకర్ ను అధిష్టానం మెప్పించి మరో అవకాశం ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అవకాశం ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. అధిష్టానం మెప్పించడంతో అద్దంకి దయాకర్ మందుల సామెల్ గెలుపుకై నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ వచ్చే విధంగా కష్టపడి పని చేశారు. పార్టీని నమ్ముకుని ఇన్ని సంవత్సరాలుగా పార్టీ విధివిధానాలకు కట్టుబడి ఉంటూ ఒక గుర్తింపు కలిగిన నాయకుడిగా అధిష్టానానికి నమ్మిన బంటుగా అనుకూలంగా ఉన్నా ఇప్పటివరకు ఎలాంటి అవకాశం ఇవ్వకపోవడంతో అతని అనుచరులు కార్యకర్తలు నిరుత్సాహానికి గురౌతున్నారు అని అన్నారు. ఇప్పటికైనా అధిష్టానం కాంగ్రెస్ పార్టీకి నమ్మినబంటుగా ఉన్న అద్దంకి దయాకర్ కు అవకాశం కల్పించాలని ఆశిస్తున్నారు.

# పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకున్న పోలీసులు

ఘట్కేసర్ మార్చ్ 5 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని కొండాపూర్ లోనీ హౌస్ నెంబర్ 4-394 ఎనిమిది మంది వ్యక్తులు నగదు పందెంలో పెట్టి తీన్ పత్తి పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్సై ప్రభాకర్, ఎస్సై నరసింహ, పిఎస్ సిబ్బంది, అట్టి ఇంటిపై రైడ్ చేయగా, 8 మంది వ్యక్తులు తీన్ పత్త ఆడుతుండగా, వారి వద్ద నుంచి 26,430 రూపాయలు, 8 మొబైల్ ఫోన్స్, ప్లేయింగ్ కార్డ్స్ ను సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన వజ్రేష్ యాదవ్, సుధీర్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్

ఘట్కేసర్ మార్చ్ 5 (నమస్తే హైదరాబాద్)
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపూర్ గ్రామపంచాయతీ, లింగాపురం, పకీర్ టేక్య తదితర గ్రామాలలోనీ 70 ఇండ్ల స్థలాలలో 20 ఇండ్లకు శంకుస్థాపన చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూడా వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాల యాదవ్. ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి బీసీలకు ఐదు లక్షలు ఎస్సీలకు ఆరు లక్షలు మంజూరు చేస్తా అన్న తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాంగ చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఇల్లు కట్టి ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపిన బిబ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్.

ప్రజలు మాట్లాడుతూ మా మా ఇండ్ల కలను సహకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, వదిలేశ్ యాదవ్ కి, వేముల మహేష్ గౌడ్ కి, సుధీర్ రెడ్డికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు ముదిరాజ్, ఘనపూర్ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయం

- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- జర్నలిస్టుల అటాక్స్ కమిటీ పునరుద్ధరించాలి
- కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన టీ.ఎస్.జె.యూ నేతలు



నమస్తే హైదరాబాద్ :
జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని టీ.ఎస్.జె.యూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టీ.ఎస్.జె.యూ) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు.రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయూ జిల్లా కమిటీ సభ్యులు కలిసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యూ ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు. విధి నిర్వహణలో రాత్రింబవళు అనే తేడా లేకుండా వార్తా సేకరణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు.అలాంటి సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టీఎస్.జె.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు.హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు,గట్టు రవీందర్,సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు,కడపాక రవి, కోశాధికారిగా సంగెం శేఖర్,ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమౌళి,బొల్లపెల్లి.జగన్,ఈసి సభ్యుడు కె.దేవేందర్,మీడియా ఇంచార్జి కార్మూరి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ మోసాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలి

- అనుమానాస్పద మెసేజులు,లింకులను ఓపెన్ చేయొద్దు
- అపరిచితులకు ఓటీపీ నంబర్లు తెలపకుండా జాగ్రత్తలు పాటించాలి
- ఆన్ లైన్ మోసాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలి
- వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్




నమస్తే హైదరాబాద్ :
టెక్నాలజీని వినియోగించుకొని కొంతమంది ఆన్ లైన్ మోసాలకు పాల్పడుతున్నారని,అలాంటి నమ్మదగని వ్యక్తులను నుండి వచ్చే ఫోన్ కాల్స్,మెసేజులకు స్పందించకుండా,ఆన్ లైన్ మోసాలకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ సూచించారు. బుధవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో గత కొంతకాలంగా సమాజంలో పెట్రేగిపోతున్న సైబర్ నేరాలపై వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య నేత్రుత్వంలో పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ముఖ్య అతిధిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఆన్ లైన్ మెసేజులను నమ్మకూడదని,ఫోనులలో వచ్చే ఓటీపీలు ఎవ్వరికి తెలపకూడదని అదేవిదంగా చేరవేయకూడదని అన్నారు.అందులో భాగంగా ప్రతినెల మొదటి బుధవారం సైబర్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి ఆన్ మోసాలను అరికట్టాలని పోలీస్ శాఖ భావిస్తుందన్నారు.విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ మీ తల్లిదండ్రులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని,సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు.అందులో వచ్చే అనుమానాస్పద మెసేజులను ఓపెన్ చేయకుండా,వారు పంపించే ఓటీపీలను ఎవరితో షేర్ చేయకూడదు అన్నారు.మనసుని మనకు అనుగుణంగా మలుచుకుని ఎలాంటి చెడు అలవాట్లను అలవర్చుకోకూడదన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్ రావు,ఎస్సై భూక్యా చందర్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ అనితా రెడ్డికి ఐడిల్ ఉమెన్ 2025 అవార్డు

నమస్తే హైదరాబాద్ : అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్ పర్సన్,కాకతీయ విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యురాలు,వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ కరుకాల అనితా రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐడిల్ ఉమెన్ 2025 అవార్డు (ఆదర్శవంతమైన మహిళ) అందుకున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ,తెలంగాణ సాహిత్య అకాడమీ,హైదరాబాద్ పాతనగర కవుల వేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 వేడుకల సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ చూపిన మహిళలకు పురస్కారాలు అందజేశారు.ఇందులో భాగంగా సమాజ సేవా రంగంలో అత్యంత సమాజ సేవ చేసిన డాక్టర్ కరుకాల అనితా రెడ్డికి అతిధుల చేతుల మీదుగా ఐడిల్ ఉమెన్ 2025 అవార్డును అందించారు. అనంతరం ప్రముఖ కవి కోరుప్రోలు హరనాథ్ సమగ్ర కవిత్వ పుస్తకావిష్కణ చేసారు.ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సురభి వాణిదేవి,డాక్టర్ బాలాచార్య నామోజు,సెక్రటరీ తెలంగాణ సాహిత్య అకాడమీ,డాక్టర్ అనితా రెడ్డి,వెమిరెడ్డి నర్సింహారెడ్డి, ప్రముఖ కవి కోరుప్రోలు హరినాథ్,డాక్టర్ నాగేశ్వరం శంకరం,తదితరులు పాల్గొని అవార్డును అందజేశారు.డాక్టర్ అనితా రెడ్డికి ఈ అవార్డు ఎందుకు అందించామని నిర్వాహకులు మాట్లాడుతూ డాక్టర్ అనితా రెడ్డి గత 30 సంవత్సరాలుగా స్వంత డబ్బులతో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ గా అనాధ పిల్లలని చదివిస్తూ ఆండగా నిలుస్తు అభివృద్ధిలోకి తీసుకుని వస్తూ,దివ్యాంగులకి,మహిళలకి, వృద్ధులకి,ఆసరాగా నిలుస్తు అవసరాలని తీరుస్తూ ముందుకు వెళుతున్నారని తెలిపారు.ఎన్నో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు వేల కొలది మొక్కలను నాటుతూ ప్రకృతిని కాపాడుతున్నారు.ఈ సేవలను మెచ్చి ప్రభుత్వం ఎన్నో గౌరవ పదవులను అందించగా అన్నిటికి వన్నె తెచ్చేవిధంగా పని చేసారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గా ఎందరో బాలబాలికలను వెట్టి చాకిరీ నుండి విముక్తి చేయించారు.బాల్య వివాహాలు ఆపి పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించారు,రెడ్ క్రాస్ ఈసీ మెంబర్ గా ఎన్నో రక్తదాన శిబిరాలను నిర్వహించి తలసేమియా బాధితులకు ఆసరాగా నిలుస్తున్నారు.సీనియర్ సిటజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ గా ఎందరో వృద్ధుల సమస్యలను పరిష్కరిస్తున్నారు.ఇప్పుడు కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలిగా విద్యార్థుల అభివృద్ధికి,విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తున్నారు.వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ గా వినియోగదారులు మోసపోకుండా తన సేవలను అందిస్తున్నారు.ఇలా ఎన్నో ఎన్నెన్నో తన సేవలను మెచ్చి ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి, నేషనల్,ఇంటర్నేషనల్ అవార్డులను అందుకున్నారు.గౌరవ డాక్టరేట్ ను సైతం డాక్టర్ అనితా రెడ్డి అందుకున్నారు.అందుకు వారి సేవలను గుర్తించి ఈ ఐడియల్ ఉమెన్ అవార్డును అందించామని తెలిపారు.డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు సంతోషాన్ని అందించడమే కాక మరింత బాధ్యత పెంచిందని, తన సేవలను గుర్తించి అవార్డుతో ప్రోత్సహించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.గౌరవ అతిధిగా,అవార్డు గ్రహీతగా కూడా ఒకే వేదిక మీద పాల్గొనడం నిజంగా గొప్పగా గౌరవంగా అనిపించింది.



# బిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులపై కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము

## బిఆర్ఎస్ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు లావుడ్య శ్రీను నాయక్




నమస్తే హైదరాబాద్ : నేరేడుచర్ల బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ గిరిజన, దళిత నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు లావుడ్య శ్రీను నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ బానోతు వెంకటేశ్వర్లు నాయక్ పై హుజూర్ నగర్ లో జరిగిన దాడిని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకుడిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యాన్ని, దుర్మార్గాన్ని ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు లావుడ్య శ్రీను నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం ఉందని బిఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకోమని రాబోయే రోజులలో ఇలాంటి దాడులు చేస్తే ధర్నా చేపట్టి నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్టీ హక్కుల కోసం పార్టీ తరపున పోరాడుతామని తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ లంకెపెల్లి నాగార్జున, ఎస్టీసెల్ మండల నాయకుడు మాలోతు శంకర్ నాయక్ పాలకీడు బిఆర్ఎస్ నాయకులు అశోక్ నాయక్ మాజీ డైరెక్టర్ హెమ్లా నాయక్ గరిడేపల్లి మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగ శేఖర్ నేరేడుచర్ల పట్టణ సోషల్ మీడియా అధ్యక్షుడు ఇంజమూరి రాజేష్, బానోతు బాలకృష్ణ నాయక్, బానోతు అభినాయక్ మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 385వ రోజు అన్నదాన కార్యక్రమం



నమస్తే హైదరాబాద్ :
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన బిట్ల వర్షిని పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు బిట్ల దేవశ్రీవల్లభ రాణి దంపతులు,సోదరి బిట్ల హాసిని సహకారంతో హనుమకొండలోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు 385వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిట్ల దేవశ్రీవల్లభ, రమా రాణి,బిట్ల హాసిని,బిట్ల వర్షిని,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్,ఊరటి రవికుమార్,సృజన, జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్),యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెళ్ళి కార్తిక్,తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డిని కలిసిన చింతల నిర్మల రెడ్డి




నమస్తే హైదరాబాద్ :
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి కలిశారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరిలోని హరివర్ధన్ రెడ్డి నివాసంలో ఆయనను తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి దూసెల్వా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలోపేతం,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరుపై చర్చించినట్లు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసేలా కార్యకర్తలను సన్నద్ధం చేసే విధంగా ముందుకు సాగాలని సూచించారు.

# మహిళల ఆర్థిక ప్రగతితోనే అభివృద్ధి సాధ్యం

- మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- బ్యాంకులు కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి
- వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య

నమస్తే హైదరాబాద్ :
మహిళలు ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా ఎదిగినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఇండియా వారి మెగా ఎంఎస్ఎంఈ ఔట్‌రీచ్ క్యాంపెయిన్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,బ్యాంకులు కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుని మహిళలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రపంచంలో తాము సాధించలేనిదంటూ ఏదీ లేదని మహిళలు రుజువు చేస్తున్నారని,అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ప్రయత్నం చేయాలన్నారు. మహిళలు అర్థికంగా రాణించినప్పుడే ఆ కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా ఎంఎస్ఎంఈ ఔట్రీచ్ ప్రచారం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రోత్సహించడం,సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు మద్దతు అందించడం లక్ష్యంగా పెట్టుకుందని ఈ సందర్భంగా యూనియన్ బ్యాంకు సంస్థను ఎంపీ అభినందించారు. ఇలా బ్యాంకులు కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుని







మహిళలు మరింత అభివృద్ధి చెందాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పెద్ద వ్యాపారాలు చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,సెంట్రల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ గుణనంద్ గామీ,జనరల్ మేనేజర్ రమేష్,రీజనల్ హెడ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నూతన గోపాల మిత్ర కేంద్రం ప్రారంభోత్సవం

### పశు వైద్యాధికారి డాక్టర్ కాకుమాను శ్రీనాథ్

నమస్తే హైదరాబాద్ : పాడి రైతులు లింగ నిర్ధారణ వీర్యంను వినియోగించుకుని ఆడ దూడలు మాత్రమే పొందగలరని పశు వైద్యాధికారి డాక్టర్ కాకుమాను శ్రీనాథ్ సూచించారు. బుధవారం జఫర్ ఘడ్ మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరంనకు డాక్టర్ కాకుమాను శ్రీనాథ్ ఉప్పుగల్ పశువైద్యాధికారి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ హిమ్మత్ నగర్ గోపాల మిత్ర సెంటర్ యందు పని చేయుచున్న గోపాల మిత్ర ఎస్.రవి గుండెపోటుతో మృతి చెందగా వారి భార్యకు తగిన అర్హతలు ఉండడంతో వారికి జిల్లా పశుగణా భివృద్ధి సంస్థ వరంగల్ ద్వారా ఎంపిక చేసి కరీంనగర్ లో గోపాల మిత్ర శిక్షణ ఇచ్చి సాంబరాజు దివ్యను గోపాలమిత్రగా నియమించినట్లు తెలిపారు. నేటి నుండి రైతులకు హిమ్మత్ నగర్ సెంటర్ నుండి కృత్రిమ గర్భధారణ సేవలు లభించనున్నట్లు పేర్కొన్నారు. లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో 66 పశువులు రాగా 22ఎదుకు రాని 26 దూడలకు నట్టల నివారణ మందులు 3గేదెలకు కృత్రిమ గర్భధారణ 12గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపామన్నారు. శిబిరంలోపశు వైద్య సిబ్బంది వి.ఏ మజుల,గోపాలమిత్ర సూపర్ వైజర్ ఎంపటి రాజేశ్వర్ రావు,గోపాలమిత్రలు గుజ్జరి రాజు,చిలువేరి నగేష్,,నమోజు రమణాచారి, మల్లెపాక సంపత్,సుదగోని గోపాల్,మైదం రజిత, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.





## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 386వ రోజు అన్నదానం



నమస్తే హైదరాబాద్ :
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంకు చెందిన చిన్నపాక మమత శ్రీకాంత్ దంపతుల కుమారుడు చిన్నపాక తన్విక్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు చిన్నపాక మమత శ్రీకాంత్ దంపతుల సహకారంతో హనుమకొండ ములుగు రోడ్డులోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 386వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నపాక మమత శ్రీకాంత్, కుమారుడు చిన్నపాక తన్విక్,కూతురు చిన్నపాక ఆద్య,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువాల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్,సృజన,జ్యోతి,భావన, బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్),యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మండల భూపాల్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెళ్ళి కార్తిక్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి బాసటగా నిలిచిన బాలవికాస


- గ్రామీణ మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్న బాల తెరిసా జింగ్రాస్
- బాలవికాస వల్లే పొదుపు చేయడం అలవర్చుకున్నా సామాన్య కూలీ నుండి నలుగురికి సాయం చేసే స్థాయిలో ఉన్నాం
- నేటితరం మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న మహిళా రైతు గూడెల్లి సుగుణమ్మ

నమస్తే హైదరాబాద్ : నేడు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారంటే బాలవికాస బాసటగా నిలవడమేనని మహిళా రైతు గూడెల్లి సుగుణమ్మ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా సుగుణమ్మ పంచుకున్న మాటలు ఇలా ఉన్నాయి. రాయపర్తి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన ఓ సాధారణ మహిళ అయిన గూడెల్లి సుగుణమ్మ ఆమె భర్త నరసయ్య దంపతులకు నలుగురు సంతానం.ఇద్దరు కూతుర్లు,ఇద్దరు కుమారులు.ప్రతిరోజు సుగుణమ్మ కూలీ పనులకు వెళ్తూ ఆమె భర్త నరసయ్య ఓ భూస్వామి వద్ద జీతం ఉండేవాడు.వీరు ఇరువురు నిరక్షరాస్యులు కావడంతో తమ పిల్లలని ఉన్నతమైన చదువులు చదివించాలని కోరిక ఉండేది.2002 సంవత్సరంలో గన్నారం గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గ్రామంలో సంఘాలు ఏర్పాటు చేశారు.ఆ సమయంలో గ్రామాల్లో డ్వాక్రా సంఘాలు కూడా ఉండేవి కావు. అలాంటి సమయంలో ఎవరు డబ్బులు పొదుపు చేసుకోవాలని చెప్పినవారు లేరు. బాలవికాస సంఘంలో ఒక మహిళగా చేరి నెల నెల గ్రూపు మీటింగ్లకు రావడం వల్ల పొదుపు ఎలా చేసుకోవాలో కుటుంబాన్ని ఎలా చక్కదిద్దుకోవాలో నేర్చుకోవడమే కాక మాలో ధైర్యం పెరిగింది. నలుగురిలో మాట్లాడే శక్తిని సహాయం చేసే గుణాన్ని పెంచుకున్నాను.బాలవికాస సంస్థ వ్యవస్థాపకురాలు బాలమ్మ ఎన్నో విధాలుగా ఎంతో మందికి సేవలు అందిస్తున్నారు. బాలమ్మను స్ఫూర్తిగా తీసుకొని నాకు చేతనైన సహాయాన్ని చేయాలని నేర్చుకున్నాను.అదేవిధంగా ఎంతో కొంత సహాయం చేస్తున్నాను. వ్యాపారం ఎలా చేయాలనేది ట్రైనింగ్ ల ద్వారా నేర్చుకొని నా భర్త నేను ఏదో ఒక వ్యాపారం చేయాలనే ఆలోచన కలిగింది.ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మేము తోటలు పెంచాలని ఆలోచనలు కలిగించుకొని మొదటగా 50 వేల రూపాయల పెట్టుబడితో ఒక మామిడి తోటను కౌలుకు తీసుకోవడం జరిగింది. ఆ తోటలో నలుగురం పని చేయగా ఖర్చులు పోను రెండు లక్షల రూపాయల ఆదాయం సమకూరింది.ఇలా వ్యాపారం చేయడం బాగుందని ఇంకా ఎక్కువగా కష్టపడితే ఎక్కువ ఆదాయం వస్తుందని రెండవసారి లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టాం.దీంతో మరింత లాభం వచ్చింది.ఇలా మా జీవితంలో ఒక్కో మెట్టు ఎదగాగలిగాం.ఇద్దరు కూతుర్ల పెళ్లిళు చేశామని వారు వారి పిల్లలతో చాలా సంతోషంగా జీవిస్తున్నారు.తమ పెద్ద కుమారుడు అనారోగ్య కారణాల వల్ల మరణించగా చిన్న కుమారుడిని ఎలాగైనా ఉన్నత చదువులు చదివించి మంచి ఉద్యోగం సాధించాలని చాలా కష్టపడ్డాం.ఎన్నో బాధలు,అవమానాలను భరించాం.కానీ తన చిన్న కుమారుడు నేడు ఒక ఉన్నత స్థాయిలో దేశానికి సేవ చేసే ఆర్మీ ఉద్యోగం చేయడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.మంచి ఇల్లు కట్టుకున్నాం.ఏమి లేని నేను నేడు 15తులాల బంగారం కొనుక్కున్నాను.రెండు ప్లాట్లు కట్టుకున్నాను. సుగుణమ్మ అంటే బాలవికాస సుగుణమ్మ అనే పేరును పొందాను.గ్రామంలోనే కాదు చుట్టు ప్రక్క గ్రామాల ప్రజలు కూడా



నన్ను ఎంతో గౌరవిస్తారు.సుగుణమ్మ ఆమె భర్త ఇద్దరు ఎంతో కష్టపడుతారు.ఎంత చిన్న పనైనా పెద్ద పనైనా విసుగు చెందకుండా ఓపికతో చేస్తారు.సమాజంలో ఇంత మంచి గుర్తింపు రావడం అంటే అది బాలవికాస, బాలమ్మ ఇచ్చిన ప్రేమ, సేవా స్ఫూర్తి ద్వారానే అని గొప్పగా చెప్పుకుంటాను.ఒకప్పుడు దేనికి పనిరాను అనుకునే నేను ఇంతమందిలో గౌరవంగా బ్రతకగలుగుతున్నాను.ఇప్పుడు కుటుంబంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చాలా సంతోషంగా ఉన్నాం.ఈ సంవత్సరం 10 నుండి 15 లక్షల పెట్టుబడి పెట్టి పది మందికి ఉపాధి కల్పించాను.నా వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాను.నేను అభివృద్ధి కావడమే కాదు గ్రామంలో బాలవికాస సంస్థ ద్వారా వాటర్ ప్లాంటును ఏర్పాటు చేసుకోవడం, చెట్లను పెంచడం,వీధులలో సోలార్ విద్యుత్ దీపాల ఏర్పాటు,అనేక విధాలుగా మా గ్రామాన్ని అభివృద్ధి పరుచుకున్నాం.ఈరోజు నన్ను ఈవిధంగా గుర్తించి ప్రోత్సహించడం చాలా బాగుంది.

bala vikasa



# ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు



నమస్తే హైదరాబాద్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్కోఫోర్స్,మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు.వీరి నుండి సుమారు సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్లు కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు,రెండు కార్లు,ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారి వివరాలు: 1. పిల్ల నాగవెంకట రంగారావు (41),కుషాయిగూడ,హైదరాబాద్, 2. ముద్దంగుల ఆదిత్య (32), లక్ష్మీకాపూల్, హైదరాబాద్, 3. కాట్రగౌడ భాస్కర్ రెడ్డి (34),కురుగోడు,బళ్లారి జిల్లా, కర్ణాటక రాష్ట్రం. పిట్ల నవీన్ (30), హైదారాబాద్, దూదివెంట్ల శ్రీధర్ (30),ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానస్పదంగా ఒక కారు తనీఖీ చేయగా అ కారులో పురుగు మందుల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైన కాట్రగౌడ భాస్కర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా మంగళవారం రోజున నిందితుడు కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్కోఫోర్స్,మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్లోని చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోడౌన్ దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్,టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు,గడ్డి మందులను స్వాధీనం చేసుకోని నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు చేసిన వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు ఇగడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులను అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు,గడ్డి మందులు,లేబుల్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,టాస్కోఫోర్స్,వరంగల్ ఏసిపిలు మధుసూధన్,నందిరాంనాయక్,టాస్కోఫోర్స్, మట్టెవాడ ఇన్స్పెక్టర్లు సార్ల రాజు,గోపి,ఎస్.ఐలు భానుప్రకాశ్,లచ్చయ్య,సాంబయ్య,ఏఏఓ సల్మాన్ పాషా,కానిస్టేబుళ్ళు సురేష్,సాంబరాజు,సురేందర్, రమేష్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# చెక్ డ్యామ్ నిర్మాణాలు చేసి నీటిని ఒడిసి పట్టాం

## గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడ్డారు
## రాజకీయ దుర్బుద్ధితో సొంత డబ్బా కొట్టుకుంటున్న దయాకర్ రావు
## ఫోన్ చేసి నీటి సమస్య తొలగించినట్టు డప్పు కొట్టుకోవడం సిగ్గుచేటు
## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు



నమస్తే హైదరాబాద్ : రైతుల పంట పొలాలు సాగునీటిని అందించేందుకు నియోజకవర్గం వ్యాప్తంగా చెక్ డ్యామ్ నిర్మాణాలు చేసి నీటిని ఒడిసిపట్టామని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు అన్నారు.బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడ్డారని ఆరోపణలు గుప్పించారు.దయాకర్ రావు రాజకీయ దుర్బుద్ధితోని ఫోన్ చేసి నీటి సమస్య తొలగించినట్టు డప్పు కొట్టుకున్నాడని ఎద్దేవా చేశారు.సొంత పొలంలో నీళ్ళు చూడటం కోసమే దయాకర్ రావు పర్యటన చేశాడని ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం దయాకర్ రావుకు కొత్తేమి కాదని అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కఠోర శ్రమ వల్ల నీళ్ళు వచ్చాయి తప్పా,దగాకోరు దయాకర్ రావు ఫోన్ కాల్ వల్ల కాదని తెలిపారు రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం కోనారెడ్డి చెరువును సొంత నిధులతో ఎమ్మెల్యే నాగరాజు పునర్నిర్మించారని,దయాకర్ రావు మతి భ్రమించి ప్రతిదీ రాజకీయ స్వార్థంతో చూస్తున్నారని మండిపడ్డారు.రైతును రాజును చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ప్రతి మినిట్ అధికారులతో మాట్లాడి ప్రతి గ్రామానికి నీళ్ళు వచ్చేలా ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే నాగరాజును విమర్శించే నైతికత బిఆర్ఎస్ నాయకులకు లేదని అన్నారు.ఖబడ్దార్ బిఆర్ఎస్ నాయకులరా ఖబడ్దార్ అని హెచ్చరించారు.తెలంగాణ అభివృద్ధి కోసమే సీఎం డిల్లి వెళు తున్నారని ఢిల్లీ వెళ్ళడాన్ని కూడా బిఆర్ఎస్ బీజేపీ నాయకులు వక్రీకరించి అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.10 ఏండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రజలకి చేసింది ఏం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై కావాలనే దృష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ని బద్నాం చేసే కార్యక్రమాలకి స్వస్తి పలకాలని దయాకర్ రావును హెచ్చరిస్తున్నామన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,వర్ధన్నపేట, ఐనవోలు, పర్వతగిరి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,సమ్మెట మహేష్ గౌడ్, జాటోత్ శ్రీనివాస్ నాయక్,పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న,తాల్లపెల్లి యాదగిరి,గుంటి కుమారస్వామి,శ్రీధర్,అక్బర్,కీమా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులకు వెళ్లిన కూలీలు ఓ చోట తవ్వగా.. బయటపడింది చూసి కళ్లు జిల్ జిగేల్!

జగిత్యాల, మార్చి 5: ఆ ఊరి జనాలందరూ పొద్దునే ఉపాధిహామీ పనులకు వెళ్లారు. అయితే ఓ చోట కూలీలు భూమి తవ్వుతుండగా గడ్డపారకు ఏదో తగిలింది. వెంటనే మిగిలిన జనాలందరూ అక్కడికి చేరుకుని మళ్లీ ఓమారు తవ్వారు. అంతే ఈసారి శబ్దం కూడా వింతగా వచ్చింది. దీంతో ఆశగా గడ్డపారతో ఆ చోట తవ్వి చూశారు. అక్కడ బయటపడింది చూసి అందరి కళ్లు ఒక్కసారిగా మెరిశాయి. ఎందుకంటే తవ్విన చోట ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఇరవై పురాతన నాణేలు బయటపడ్డాయి. ఈ నాణేలను చూసి గుప్త నిధులుగా భావించిన జనాలు అధికారులకు సమాచారం అందించారు. ఈ సంఘటన జగిత్యాల జిల్లా బతికేపల్లి గ్రామంలోని పెద్ద గుట్ట ప్రాంతంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే..జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికేపల్లి గ్రామంలో పెద్ద గుట్ట ప్రాంతంలో తాజాగా ఉపాధిహామీ పనుల్లో భాగంగా కూలీలు మట్టి తవ్వుతవ్వడం ప్రారంభించారు. అయితే ఓ చోట తవ్వుతుండగా పురాతన నాణేలు బయట పడ్డాయి. ఈ విషయాన్ని వారు వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్ ముంజ మహేశ్వరికి తెలియజేయగా.. ఆమె రెవెన్యూ అధికారులకు తెలిపాడు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆర్ఐ తవ్వకాల్లో బయటపడ్డ నాణేలను పరిశీలించారు. వాటిపై ఉన్న భాష తొలుత ఉర్దూగా భావించినా.. తరువాత అది పర్షియన్ భాషగా అధికారులు గుర్తించారు.అక్కడ లభ్యమైన నాణేలను డీటీఓ కార్యాలయంలో అప్పజెప్పినట్లు ఆర్ఐ జమున మీడియాకు తెలిపారు. అయితే గుప్త నిధులు దొరికాయనే విషయం దావానంలా పొక్కడంతో ఊరుఊరంతా ఘటనా ప్రాంతానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. సమాచారం అందుకున్న ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రవి కిరణ్ బతికేపల్లికి గ్రామానికి చేరుకుని జనాలకు అసలు సంగతి చెప్పారు. అపోహలు నమ్మవద్దని, అవి పురాతన నాణేలని ఉపాధి కూలీలు, ప్రజలకు వివరించారు.

# రైతుల రుణమాఫీ చేయాలి..!



**నమస్తే హైదరాబాద్ :** సల్మన్):కేంద్ర ప్రభుత్వం 2021లో ఢీల్లీ రైతు ఉద్యమ విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ద్రోహం చేసిందని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు విమర్శించారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో జరుగుతున్న ఆందోళనలో భాగంగా విజయవాడ లెనిన్ సెంటర్లో ధర్నా జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ మద్దతు ధరలు, రైతులకు ఆర్థిక తోడ్పాటు వంటి అంశాలలో కేంద్ర ప్రభుత్వమే నియమించిన పార్లమెంటరీ కమిటీ చేసిన సూచనలను కూడా అమలు పరిచేందుకు చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు.

విద్యుత్ సవరణ చట్టాన్ని యధాతథంగా అమలు చేయుటకు పూనుకోవడం బాధాకరమైన్నారు. మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి మరో మూడు పథకాలు రూపొందించిందని, రైతుల అజమాయిషీలో ఉన్న ప్రాథమిక సహకార సంఘాలను, మత్స్యకార, రైతుల సహకార సంఘాలను, పాడీ రైతుల సహకార సంఘాలను పెట్టుబడిదారులకు అప్పగించేందుకు చట్టం చేసిందన్నారు. డిజిటల్ అగ్రిమిషన్ పేరుతో 11 కోట్ల మంది రైతులను కార్పొరేట్ కంపెనీలకు కట్ట బెట్టడానికే ఈ పథకాన్ని రూపొందించడం అన్యాయమన్నారు. మన రాష్ట్రంలో తెలుగుదేశం నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాయలసీమ, వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులను పూర్తి చేయడానికి తగిన నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. తెలుగు గంగా, పూలసుబ్బయ్య వెలుగొండ, గాలేరు నగరి, హంద్రీ–నీవా ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని అందుకు గాను అధిక నిధులు కేటాయించాలని కోరారు. హంద్రీ–నివా కాలవను విస్తరింప చేయడానికి బదులు ల్కెనింగ్ చేయటం రాయలసీమను శాశ్వతంగా కరువు సీమగా మార్చడమేనన్నారు. అదేవిధంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. వి. వి. ప్రసాద్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ అన్ని పంటలకు సి2ం50% ప్రకారం మద్దతు ధరలు ప్రకటించి అమలుకు పార్లమెంట్‌లో చట్టం చేయాలని, రైతులకు, కౌలురైతులకు, వ్యవసాయ కార్మికులకు రుణమాఫీ చేయాలని, కేరళ తరహాలో రుణ విమోచన చట్టం తీసుకువచ్చి ఆత్మహత్యల నుండి రైతాంగాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి, కార్మిక సంఘ నాయకులు కాసాని గణేష్ బాబు, రైతు నాయకులు జీవి రంగారెడ్డి, వెంకటరెడ్డి, కొప్పుల విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

---





**నమస్తే హైదరాబాద్ :**

ఒంగోలు. పట్టణంలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్, మాకు ఆత్మీయులైన యంగ్ డైనమిక్ లీడర్ దామచర్ల సత్య ని నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మక్కెన సురేంద్రబాబు, స్టేట్ సెక్రటరీ షేక్ ఖాదర్ వలీ ,మరియు ఈసీ మెంబర్లు వెంకటేశ్వర్లు, రాకేష్ బాబు, కోటేశ్వరరావు,జయ ప్రకాష్ తదితరులు దామచర్ల సత్య ని కలిసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సహిత విద్యతో దివ్యాంగులకు మెరుగైన జీవనం: ఎంఈవో

**నమస్తే హైదరాబాద్ :**
ప్రకాశం జిల్లా కంభం: ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ దివ్యాంగులకు మెరుగైన జీవనాన్ని అందిస్తుందని, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి ఉపయుక్తంగా ఉంటుందని ఎంఈఓ–2 టి.శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక బోర్డు స్కూల్లోని భవిత కేంద్రాన్ని ఎంఈఓ–2 ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను, రికార్డులను,బోధనోపకరణాలను విద్యార్థుల హాజరును, పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీని పరిశీలించారు. అనంతరం డొక్కా.సీతమ్మ మధ్యాహ్న బడి భోజనాలను రుచిచూసి నిర్వాహకులను ప్రశంసించారు. కార్యక్రమంలో సిఆర్పీ.









మురళీమోహన్, ప్రధానోపాధ్యాయుడు వరికుంట్ల.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయురాలు ఖుర్షీద్ తమీన్, ఫిజియోథెరపిస్ట్ సంధ్య, ఐఈఆర్పిలు అరుణ్ కుమార్,ఈశ్వరి,బాల బాలికలు,స్కూల్ సిబ్బంది,మధ్యాహ్న భోజన సిబ్బంది,ఆయా, తదితరులు పాల్గొన్నారు.

# స్నాతకోత్తర కోర్సుల్లో ప్రవేశానికి విద్యార్థులు సిద్ధం కావాలి!

## – ఏ.కే.యూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ సోమ శేఖర విజ్ఞప్తి






**నమస్తే హైదరాబాద్ :** ,డిగ్రీ ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్ లో స్నాత కోత్తర స్థాయిలో ఏయే కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలో అనే విషయంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ డి.ఓ.ఏ విభాగం ఆద్వర్యంలో బుధవారం ఒంగోలు లోని శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల ప్రాంగణంలో " స్టూడెంట్ కెరీర్ గైడెన్స్ ఆన్ పీజీ కోర్సెస్ ఇన్ ఏ.కే.యూ " అనే అంశంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ జి.సోమ శేఖర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న విద్యాసంవత్సరం నందు పీజీ కోర్సుల్లో ప్రవేశానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అన్ని సెట్ లకు ఎంట్రన్స్ పరీక్షల నిమిత్తం నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు ప్రస్తుతం 13 కోర్సులు అందుబాటు లో ఉన్నాయని, వాటికి సంబంధించి ప్రవేశాల కోసం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏ.సి.ఈ డాక్టర్ అంచుల భారతీ దేవి మాట్లాడుతూ ఏ.పి.పీజీ సెట్ ఎంట్రన్స్ పరీక్ష లను 9-6-3025 నుంచి 13-6-2025 వరకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం లో ప్రవేశాల కోసం 25-06-2025 న ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొత్తగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ లో పి.జి. ప్రవేశాలతో పాటుగా పిహెచ్.డి అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని, 2025-26 విద్యా సంవత్సరంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు పిహెచ్.డి ప్రవేశం కోసం పీజీ పూర్తి చేసుకున్న వారిలో ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మే,2వ తేదీ నుంచి మే,5వ తేదీ వరకు చేపట్టే ఏ.పి.ఆర్.సెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఐసెట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ర్యాంకుల ఆధారంగా ఎం.బి.ఏ విభాగంలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తామని కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు సహాయ ఆచార్యుడు డాక్టర్ జడ.అరుణ్ కుమార్ తెలిపారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు పి.జి.అడ్మిషన్ల కోసం పూర్తి వివరాలు కావాల్సిన విద్యార్థులు యూనివర్శిటీ పని వేళల్లో డి.ఓ.ఏ కార్యాలయం నందు స్వయంగా సంప్రదించ వచ్చు. దూర ప్రాంత విద్యార్థులు సెల్ మెంబర్లు: 6304343448, 8978496178 లలో సంప్రదించాలని ఏ.కే.యూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ జి సోమ శేఖర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి చెందిన సహాయ ఆచార్యులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్ (సోషల్ వర్క్ విభాగం), డాక్టర్ ఈత ముక్కల(కెమిస్ట్రీ డిపార్టుమెంటు), కోలా సాయి బాబు(కంప్యూటర్స్ డిపార్టుమెంటు), శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ . యోగయ్య చౌదరి లతో బాటు ఏ.కే.యూ. డి.ఓ.ఏ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# రాత్రి పగలు వెలుగుతున్న విద్యుత్ దీపాలు

**నమస్తే హైదరాబాద్ :** ,మండల కేంద్రమైన గుడ్లూరు గ్రామ పరిధిలోని సినిమా సెంటర్ వద్ద నుండి కావలి వైపు వెళ్లే రహదారి రోడ్డు. పిల్లలు గుంట. మామిడి చెట్లు. న్యూ రెస్టారెంట్ వరకు అమార్చిన విద్యుత్ దీపాలు. పగలు రాత్రి అనే తేడా లేకుండా వెలుగుతానే ఉంటాయి. సినిమాలు సెంటర్. వైయస్సార్ విగ్రహం సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభానికి మార్చిన స్విచ్ బోర్డును గ్రామపంచాయతీ కార్మికుడు చేతి వేలుతో నొక్కిన అనంతరం వీధి దీపాలకు విద్యుత్ సరఫరా అవుతుంది. రాత్రి ఆరు గంటలకు వెలిగిన విద్యుత్ దీపాలు మధ్యాహ్నం 12 గంటల వరకు వెలుగుతానే ఉంటాయి. ఒక్కొక్క రోజు స్విచ్ ఆఫ్ చేయకపోవడంతో రాత్రులు పగలు వెలుగుతూనే ఉంటాయి. దీంతో విద్యుత్ దుబారాగా ఖర్చు చేయడంతో అధికంగా బిల్లులు వచ్చి గ్రామపంచాయతీ మీద భారం పడుతుంది. విద్యుత్ బిల్లులు తడిసి మోపిడై గ్రామపంచాయతీ బోర్డు బిల్లులు కట్టలేక చేతులెత్తేయడంతో ప్రభుత్వం విడుదల చేసిన నిధుల నుండి విద్యుత్ బిల్లులకు లాగేస్తుంది. గ్రామ సర్పంచులు అభివృద్ధి పనులు చేయలేక చేతులెత్తేశారు. విద్యుత్తును దుబారా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని ప్రభుత్వ అధికారులు ఒకవైపు చెబుతున్న గ్రామపంచాయతీ పాలకులు పెడచెవిన పెట్టడంతో విద్యుత్ బిల్లుల అధికంగా వస్తున్నాయి. మండల కేంద్రమైన గుడ్లూరు ప్రభుత్వ కార్యాలయాలలో ఫ్యాన్లు లైట్లు ఉదయం 9 గంటల వరకు తిరుగుతూనే ఉంటాయి. అందువలన విద్యుత్ బిల్లులు అధికంగా రావడంతో బకాయిలపడి చెల్లించలేక పోతున్నారు. ప్రభుత్వ సొమ్ము నుండి విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు కాబట్టి వారి సొమ్ము ఏమి పోదు. విద్యుత్ బిల్లులు ఎంత వచ్చినా చెల్లిస్తూనే ఉన్నారు. కొన్ని కార్యాలయాలు అటెండర్లు స్విచ్లు ఆఫ్ చేయకపోవడంతో ఫ్యాన్లు ఉదయం 6 గంటల వరకు నిరంతరం తిరుగుతూనే ఉంటాయి. విద్యుత్తు ట్యూబ్ లైట్లు వెలుగుతూనే ఉంటాయి. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజనీరు ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నప్పుడు ప్రభుత్వం ఇచ్చిన లాంధరును ఉపయోగించి ఆయన సొంత పనులకు మరొక లాంధరును ఉపయోగించేవారు. ఆయనకు ఆదర్శంగా ఉండకపోయినా విద్యుత్ను పొదుపుగా వాడి ప్రభుత్వానికి విద్యుత్ బిల్లులు భారం కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది.



## సినిమా




# కన్న తండ్రిని కొడుకు ఎందుకు హత్య చేయాలనుకున్నాడు?

జబర్దస్త్ ఫేమ్, స్టార్ కమెడియన్ ధన్ రాజ్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం రామం రాఘవం. ధన్ రాజ్ తో పాటు మరో ప్రముఖ నటుడు, దర్శకుడు సముద్ర ఖని ఇందులో మరో కీలక పాత్ర పోషించాడు. తండ్రీ కొడుకుల సెంటిమెంట్ తో రూపొందిన ఈ మూవీ ఫిబ్రవరి 21న థియేటర్లలో విడుదలైంది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ముందు నుంచి చాలామంది అనుకున్నబలగం తరహాలో లేకపోయినా ఉన్నంతలో డీసెంట్ మూవీ అనిపించుకుంది. కథ, టేకింగ్ పరంగా రామం రాఘవం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అలాగే డైరెక్టర్ గా ధన్ రాజ్ కు కూడా మంచి మార్కులే పడ్డాయి. అయితే పేరున్న పెద్ద నటీనటులు లేకపోవడం రామం రాఘవం సినిమాకు మైనస్ గా మారిపోయంది. అందుకే ఈ మూవీ ఎక్కువ రోజులు థియేటర్లలో ఆడలేకపోయింది. అయితే ఓటీటీ ఆడియెన్స్ ను అలరించేందుకు డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ మీదకు వస్తోంది. ప్రముఖ ఓటీటీ సంస్థ సన్ నెక్ట్స్ రామం రాఘవం సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. తాజాగా అ సినిమాపై కీ అప్డేట్ ఇచ్చింది. మార్చి 14 నుంచి రామం రాఘవం సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో సినిమా పోస్టర్ ను కూడా షేర్ చేసింది. 'ఈ తండ్రీకొడుకుల ప్రయాణం మీరు ఊహించలేనిది' అని దీనికి క్యాప్షన్ ఇచ్చింది. కాగా రామం రాఘవం సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులు ఈటీవీ విన్ వద్ద కూడా ఉన్నాయి. ఇటీవలే ఈ వివరాలను సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది ఈటీవీ విన్ సంస్థ. త్వరలోనే రిలీజ్ చేస్తామని వెల్లడించిన సంస్థ ఇంకా అధికారిక తేదీని ప్రకటించలేదు. ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్పై పృథ్వీ పోలవరపు రామం రాఘవం సినిమాను నిర్మించారు.సునీల్ , మోక్ష సేన్‌గుప్తా, హరీష్ ఉత్తమన్, వెన్నెల కిషోర్, సత్య, పృథ్వీ రాజ్, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి, చిత్రం శ్రీను, రచ్చ రవి,ఇంటూరి వాసు, రాకెట్ రాఘవ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. విమానం' సినిమా దర్శకుడు శివప్రసాద్ యానాల స్టోరీ అందించగా, అరుణ్ చిలువేరు సంగీతం అందించారు.




# ఈ పండు క్యాన్సర్‌కు దివ్యౌషధం.. ఏడాదికి ఒక్కసారైనా తినాల్సిందే



ప్రకృతితో సహజసిద్ధంగా దొరికే కొన్ని పండ్లు, ఆహారాలు మన ఆరోగ్యానికి నిజంగానే వరం లాంటివి. ముఖ్యంగా ఈ ఆకుపచ్చ ముళ్ల పండు అలాంటి అద్భుతమైన పండ్లలో ఒకటి. ఈ పండు క్యాన్సర్‌కు వ్యతిరేకంగా పోరాడే శక్తివంతమైన ఆయుధం. దీని పేరు 'సోర్సోప్' లేదా 'గ్రావియోలా' పండు అంటారు. దీనిని లక్ష్మణ పండు, హనుమాన్ పండు అని కూడా అంటారు. ఈ ఆకుపచ్చ పండుకి చుట్టూ ముళ్ళు ఉంటాయి. బయటి నుండి గట్టిగా కనిపిస్తుంది. కానీ లోపల మృదువుగా, జ్యుసిగా ఉ ంటుంది. ఇది ఆరోగ్యానికి అవసరమైన పోషకాలతో నిండి ఉంటుంది. దీని ఆకులు, పండ్లు, విత్తనాలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో పోరాడే అద్భుతమైన సామర్థ్యాలను కలిగి ఉంటాయని నిపుణులు అంటున్నారు.మధ్య, దక్షిణ అమెరికాలో సాంప్రదాయ వైద్యంలో భాగమైన ఈ పండు ఆరోగ్య ప్రయోజనాలకు ఎంతో ప్రసిద్ధి చెందుతోంది. క్యాన్సర్ తో పోరాడటం నుంచి గుండెపోటును నివారించడం వరకు అనేక ప్రయోజనాలు అందిస్తుంది. లక్ష్మణ పండు రుచి స్ట్రాబెర్రీలు, అరటిపండ్ల మిశ్రమంలా ఉంటుంది. దీని గుజ్జు చాలా క్రీమీగా ఉంటుంది. పోషకాల విషయానికొస్తే కప్పు లక్ష్మణ పండులో 148 కేలరీలు, 7.42 గ్రాముల ఫైబర్, 37.8 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇందులో విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్నందున, ఇది మధుమేహ రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉ ంటుంది. కడుపు నొప్పి, జ్వరం, పరాన్నజీవి ఇన్ఫెక్షన్లు, అధిక రక్తపోటు వంటి సమస్యలకు చికిత్స చేయడానికి లక్ష్మణ పండును ఉపయోగిస్తారు. క్యాన్సర్‌తో పోరాడడంలో లక్ష్మణ పండు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. జర్నల్ ఆఫ్ మెడిసినల్ కెమిస్ట్రీలో ప్రచురితమైన ఒక అధ్యయనంలో ఈ పండులోని లాక్టోబాసిల్లస్‌లోని సమ్మేళనాలు రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో కీమోథెరపీ కంటే ఎక్కువ ప్రభావవంతంగా ఉన్నాయని కనుగొన్నారు. 2016లో 'సైంటిఫిక్ రిపోర్ట్స్'లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం ప్రోస్టేట్ క్యాన్సర్‌పై లక్ష్మణ పండు తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. 2024 సమీక్షలో లాక్టోబాసిల్లస్ పండ్లు క్యాన్సర్ కణాలను చంపే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని కనుగొన్నారు. దీనిలోని అసిటోజెనిన్లు, ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్ వంటి సమ్మేళనాలు క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడతాయి. అయితే ఈ లక్ష్మణ పండు వల్ల కూడా కొన్ని దుష్ప్రభావాలు ఉన్నాయి. 2022 అధ్యయనం ప్రకారం.. అధిక స్థాయిలో అసిటోజెనిన్‌లు తీసుకుంటే ఒంట్లో విషపూరితం కావచ్చని, ఇది పార్కిన్సన్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరించింది. అందుకే ఈ పండ్లను మితంగా మాత్రమే తీసుకోవాలి. అమితంగా తింటే అనర్థాలు తప్పవన్నమాట.

# వారి కోసం ఎస్‌బీఐ ప్రత్యేక స్కీమ్.. మార్చి 31 వరకు గడువు!

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%బాదీ×%) సీనియర్ సిటిజన్ల కోసం %బాదీ× ఔవఝుతీవ% డిపాజిట్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం 60 ఏళ్ళు పైబడిన అన్ని సీనియర్ సిటిజన్లకు వర్తిస్తుంది. ఎస్‌బీఐ పథకంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై (%ఖీణ%) సాధారణం కంటే ఎక్కువ రేటుకు వడ్డీ లభిస్తుంది. బ్యాంక్ వివరాల ప్రకారం.. ఈ పథకం 31 మార్చి 2024 వరకు పెట్టుబడికి అందుబాటులో ఉంటుంది. తమ డబ్బును సురక్షితంగా ఉంచుకోవాలనుకునే వారికి, మంచి రాబడిని పొందాలనుకునే సీనియర్ సిటిజన్లకు ఇది మంచి ఎంపిక.రిస్క్ లేని స్కీమ్:

ఈ పథకం రిస్క్ లేని పెట్టుబడిని కోరుకునే సీనియర్ సిటిజన్ల కోసం రూపొందించబడింది. ఈ పథకాన్ని ప్రభుత్వ బ్యాంకు అందిస్తోంది కాబట్టి ఈ పథకం పూర్తిగా సురక్షితం.

వడ్డీ రేటు, పెట్టుబడి కాలం:ఈ పథకంలో లభించే వడ్డీ రేట్లు సాధారణ ఎఫ్‌డీ కంటే 0.50% ఎక్కువ. అంటే, ఎస్‌బీఐ సాధారణ ఎఫ్‌డీ 6.50% వడ్డీని పొందుతుంటే, ఈ పథకంలో సీనియర్ సిటిజన్లు 7% వడ్డీని పొందుతారు. పెట్టుబడిదారులు 1 సంవత్సరం నుండి 10 సంవత్సరాల వరకు కాలాన్ని ఎంచుకోవచ్చు. ఇది వారి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్లాన్ చేసుకోవడం సులభం చేస్తుంది.




ఎలా పెట్టుబడి పెట్టాలి?ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి సీనియర్ సిటిజన్ల వయస్సు 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ ఉ ండాలి. ఆసక్తి ఉన్న ఎవరైనా ఎస్‌బీఐ బ్రాంచ్‌ను సందర్శించడం ద్వారా లేదా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా దీనిలో పెట్టుబడి పెట్టవచ్చు. దీని కోసం వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్ లేదా పాన్ కార్డ్, చిరునామా రుజువు వంటి పత్రాలను ఇవ్వాలి.

ఈ పథకం ప్రయోజనాలు: అధిక వడ్డీ రేటు %-% సీనియర్ సిటిజన్లు సాధారణ %ఖీణ% కంటే ఎక్కువ వడ్డీని పొందుతారు.

పెట్టుబడి కాలం %-% 1 సంవత్సరం నుండి 10 సంవత్సరాల వరకు కాలాన్ని ఎంచుకునే అవకాశం ఉంటుంది.

త్రైమాసిక వడ్డీ చెల్లింపు %-% పెట్టుబడిదారుడికి ప్రతి మూడు నెలలకు వడ్డీ.

సురక్షితమైనది, నమ్మదగినది %-% ఇది %బాదీ×% పథకం డబ్బు పూర్తిగా సురక్షితం. అలాగే, డిపాజిట్ ఇన్సూరెన్స్, క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (%ణ×జ+జ%) రూ. 5 లక్షల వరకు డిపాజిట్లకు హామీ ఇస్తుంది.

పదవీ విరమణ తర్వాత కూడా క్రమం తప్పకుండా ఆదాయం కోరుకునే సీనియర్ సిటిజన్లకు %బాదీ× ఔవఝుతీవ% డిపాజిట్ ఒక అద్భుతమైన ఎంపిక. దీనికి అధిక వడ్డీ రేట్లు, సురక్షితమైన పెట్టుబడి, దరఖాస్తు చేసుకునే సులభమైన విధానం ఉన్నాయి. మీరు లేదా మీ కుటుంబంలోని ఎవరైనా సీనియర్ సిటిజన్ అయితే, ఈ పథకం వారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

# డబ్బులు లేక, 8 నెలలుగా కూతురిని స్కూల్‌కి పంపలేదు.



ఒక వైపు, క్రికెట్ ఆటగాళ్ళు ఒక మ్యాచ్, టోర్నమెంట్ నుంచి లక్షలు, కోట్లు సంపాదిస్తుంటారు. మరోవైపు, పాకిస్తాన్ తరపున అనేక మ్యాచ్‌లను గెలిచిన ఆటగాడు మాత్రం.. ఎవరూ ఊహించలేని విధంగా అత్యంత దయనీయమైన స్థితిలో నిలిచాడు. ఈ ఆటగాడు మరెవరో కాదు ఉమర్ అక్మల్. పాకిస్తాన్ తరపున 16 టెస్టులు, 121 వన్డేలు, 84 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఉమర్ అక్మల్ ఒక టాక్ షోలో మాట్లాడుతూ.. తన ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉందని, తన కూతురిని స్కూల్‌కి పంపించడానికి కూడా తన దగ్గర డబ్బు లేదని చెప్పుకొచ్చాడు.ఉమర్ అక్మల్ ఏమన్నాడంటే.. టాక్ షోలో ఉమర్ అక్మల్ మాట్లాడుతూ, 'మెక్‌డొనాల్డ్స్‌లో నా కూతురిని తినిపించేత డబ్బు నా దగ్గర లేదు. నేను చాలా నిజాయితీగా ఈ విషయం చెబుతున్నాను. ఫీజు కట్టడానికి నా దగ్గర డబ్బు లేకపోవడంతో నేను నా కూతురిని 8 నెలలుగా స్కూల్‌కి పంపలేదు. నా కుటుంబంలో ఎవరూ నాకు మద్దతు ఇవ్వలేదని, కష్ట సమయాల్లో నా భార్య మాత్రమే నాకు అండగా నిలిచిందని ఉమర్ అక్మల్ భావోద్వేగం చెందాడు. 'నా భార్య నాకు ప్రాణ స్నేహితురాలు. ఏది ఏమైనా, నేను మీతోనే నిలబడతాను' అంటూ నాకు ధైర్యం చెప్పిందంటూ ఉద్వేగం చెందాడు.ఉమర్ అక్మల్‌ను పాకిస్తాన్‌లో సూపర్‌స్టార్‌గా పరిగణించేవారు. కానీ, కొన్ని తప్పుల కారణంగా అతని కెరీర్ అకస్మాత్తుగా ముగిసింది. ఉమర్ అక్మల్, బాబర్ ఆజం ఇద్దరూ బంధువులు. బాబర్ క్రికెట్ ప్రాథమికాలను నేర్చుకుంటున్నప్పుడు, ఉమర్ అక్మల్ పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మన్. కానీ, బాబర్ తనకు ఏమాత్రం సహాయం చేయలేదని ఉమర్ అక్మల్ ఇటీవల ఆరోపించాడు. తనకు ఇష్టమైన అబ్బాయిలను ఆడించేవాడని, పాకిస్తాన్ బెంచ్ స్ట్రెంత్‌ను పట్టించుకోలేదంటూ విమర్శలు గుప్పించాడు. ఉమర్ అక్మల్ కెరీర్.. ఉమర్ అక్మల్ పాకిస్తాన్ తరపున 16 టెస్టుల్లో 35 కంటే ఎక్కువ సగటుతో 1003 పరుగులు చేశాడు. వన్డేల్లో, అతను 121 మ్యాచ్‌ల్లో 3194 పరుగులు చేశాడు. అందులో అతను 2 సెంచరీలు, 20 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ ఆటగాడు టీ20లో 26 సగటుతో 1690 పరుగులు కూడా చేశాడు. ఉమర్ అక్మల్ తన కెరీర్‌లో మొత్తం 25 సెంచరీలు సాధించాడు. అక్మల్ గత 6 సంవత్సరాలుగా అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. అతను తన చివరి మ్యాచ్‌ను 2019లో ఆడాడు. ఈ ఆటగాడు కేవలం 28 సంవత్సరాల వయసులో జట్టుకు దూరంగా ఉన్నాడు. ఆ తర్వాత అతను తిరిగి రాలేదు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 06-03-25 (4).pmd 8 3/6/2025, 12:35 AM